
# మీరే కావాలి



## మోహనరెడ్డి

**రుక్మిణీ మ్యారేజ్ బ్యూరో.**

**రిసెప్షన్‌లో లాస్యప్రియ బిజీగా వుంది. ఫోన్ కాల్స్ రిసీవ్ చేసుకోవడం, ఎంక్వయిరీకి వచ్చినవారికి అవసరమైన వివరాలు ఓర్పుగా చెప్పడం, కంప్యూటర్‌లో డేటా ఎంట్రీ చేయడంలో విపరీతమైన పని ఒత్తిడిలో ఉందామె.**

**"ఎక్స్‌క్యూజ్‌మి"**

ప్రింటర్ సెట్ చేస్తున్న లాస్యప్రియ తలెత్తి చూసింది.

"పేరు రిజిస్టర్ చేయించుకోవడానికి వచ్చాను..."

"ఆరు ఫోటోలు..."అవసరమైన వివరాలు చెప్పబోయింది.

"నిన్న ఫోన్ చేసినప్పుడు మీరు అన్ని వివరాలు చెప్పారు. ఇప్పుడు పేరు నమోదు చేయించుకోడానికి వచ్చాను. ఎవరిని కలవాలో చెబుతారా?"

కో ఆర్డినేటర్ రామ్ కుమార్ సీటు వైపు చూపింది. "వారితో మాట్లాడి అప్లికేషన్ పూర్తి చేసి ఇవ్వండి."

"థ్యాంక్యూ" ఆమెతో చెప్పి అటువైపు నడిచాడు పినాకపాణి.

గంట తర్వాత బయటికి వెళ్తూ ఆమె వైపు చూశాడు అప్రయత్నంగా.

కిందపడిన కాగితం అందుకోవడానికి పక్కకు వంగిందామె.

పొడవాటి జడ భుజం మీదుగా ముందుకు పడింది.

జడ వెనక్కు వేసుకుని తల వంచుకుని పని చేసుకుంటోంది.

ఆదివారం 11 గంటలకు శిశువిహార్‌కు వెళ్ళాడు పినాకపాణి.

శిశువిహార్ కేర్‌టేకర్ మనోహర్ అతనికి బాల్యస్నేహితుడు.

ఇద్దరూ మాట్లాడుకుంటుండగా ఆమె వరండాలో తమ ముందు నుండి వెళ్తూ కనిపించింది.

"ఆమె ఇక్కడికెందుకొచ్చింది?" ప్రశ్నార్థకంగా అడిగాడు.

"ఎవరు?" ఆశ్చర్యంగా అడుగుతూ అటువైపు చూశాడు మనోహర్.

గేటుదాటి బయటికి వెళ్తున్న లాస్యప్రియ కనిపించింది.

"లాస్యప్రియ గురించి అడుగుతున్నావా?"

ఆమె పేరు అప్పటివరకు తెలియకపోయినా అవునన్నట్లు తలూపాడు పినాకపాణి.

"ఆమె ప్రతి ఆదివారం శిశువిహార్‌కు వస్తుంది. ఉదయం 8 గంటలకు వచ్చి 11 గంటల వరకు ఇక్కడ పిల్లలతో గడుపుతుంది. పిల్లలకు అర్థమయ్యే విధంగా మంచి కథలు చెబుతుంది. వాళ్ళు చెప్పే కబుర్లు ఓపికగా వింటుంది. పాటలు పాడి వినిపిస్తుంది, పిల్లల చేత పాడిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఆమె కూడా వాళ్ళతో పాటు కలిసిపోతుంది. లాస్యప్రియ రావడం చూస్తే పిల్లల ముఖాల్లో ఎంత సంతోషం కనిపిస్తుందో మాటలతో చెప్పలేము."

"ఇలా రావడం వల్ల ఆమెకు కలిగే ప్రయోజనమేముంది?" ఆశ్చర్యంగా అడిగాడు పినాకపాణి.

స్నేహితుడి వైపు తదేకంగా చూశాడు మనోహర్.

"ఆత్మ సంతృప్తి. అంతకు మించిన ఆనందం, ఐశ్వర్యం మరేముంటాయి కనుక? ఈ అనాథ పిల్లలతో కాసేపు గడపడం వల్ల తనకు ఆత్మ సంతృప్తి కలుగుతుంది. అందుకే ప్రతి ఆదివారం ఈ పిల్లలతో గడపడాన్ని ఆమె తన జీవన విధానంలో ఒక భాగం చేసుకుంది. అవునూ! నీకు లాస్యప్రియ ఎలా తెలుసు?" అడిగాడు మనోహర్.

"మొన్న రుక్మిణీ మ్యారేజ్ బ్యూరోకు వెళ్ళినప్పుడు చూశాను. ఆ రోజు అక్కడ రిసెప్షన్‌లో పని చేస్తూ కనిపించింది. ఈ రోజు ఇక్కడ కనిపించడం వల్ల ఆశ్చర్యంగా అనిపించింది అది గాను. అంతే."

"మ్యారేజ్ బ్యూరోకు వెళ్ళావంటే త్వరలో పెళ్ళి చేసుకుని మాకు విందు భోజనం పెడుతున్నావన్న మాట. మ్యాచ్ ఏదైనా సెటిలైందా?" మనోహర్ మాటలకు నవ్వాడు పినాకపాణి.

"ఊహుఁ ఇంకా కాలేదు. మ్యారేజ్ బ్యూరోలో కొందరు అమ్మాయిల ఫోటోలు చూపించి వివరాలు చెప్పారు. ఇంకా పెళ్ళి చూపులు కూడా కాలేదు. అప్పుడే పెళ్ళి వరకు ఆలోచించావా?"

ఇద్దరూ నవ్వుకున్నారు.

ఆ రోజు కూరగాయల ఖర్చుల వివరాలు పరిశీలించి ఫైల్ మూశాడు మనోహర్.

"మరో రెండు రోజుల్లో నేను ఈ ఉద్యోగం మానేస్తున్నాను. కోయంబత్తూరులో నాకు జాబ్ వచ్చిన సంగతి నీకు తెలుసుకదా! ఉదర పోషణార్థం ఇంత కాలం చేసిన ఈ చిన్న ఉద్యోగం నాకు జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పింది. ఈ రెండు సంవత్సరాలు పగలంతా ఇక్కడ అనాథ పిల్లలతో సహజీవనం చేసి వారి మంచి చెడ్డలు చూసే కేర్‌టేకర్‌గా గడపడం నాకు ఒక అందమైన అనుభూతిగా జీవితాంతం మిగిలిపోతుంది" తాను చేస్తున్న ఆ చిన్న ఉద్యోగం పట్ల అతను ఎంతగా అభిమానం, ఇష్టం పెంచుకున్నాడో అర్థమవుతోంది.

స్నేహితునితో కాస్సేపు గడిపి బయటికి నడిచాడు పినాకపాణి.

నాలుగు రోజుల తర్వాత–

పండుగ రోజు సాయంత్రం గుడికి వెళ్ళాడు పినాకపాణి.

దైవదర్శనం చేసుకుని బయటికి రాబోతుండగా మైక్ ఎనౌన్స్‌మెంట్ వినిపించింది. "మరి కొద్దిసేపట్లో కుమారి లాస్యప్రియ గారి గాత్రకచేరి జరుగుతుంది. పక్క వాయిద్యాలు..."

విశాలమైన ఆలయ ప్రాంగణంలో చుట్టూ పరికించి చూశాడు.

దయాస్‌పై ఆమె కనిపించింది. లాస్యప్రియను చూడగానే అతని వదనంపై చిరునవ్వు కదలాడింది.

వయొలిన్,మృదంగం కళాకారులు శృతి సరి చూసుకుంటున్నారు. ఆమె శ్రద్ధగా గమనిస్తోంది.

దాదాపు గంటన్నర సేపు జరిగిన గాత్రకచేరీని తన్మయంగా ఆలకించాడు పినాకపాణి.

* * *

కాలింగ్‌బెల్ శబ్దానికి తలుపు తెరిచింది వరలక్ష్మి.

ఎదురుగా బ్యాంక్ ఆఫీసర్, మేనేజర్ కనిపించారు. ఆమెను చూసిన వెంటనే గుర్తుపట్టాడు పినాకపాణి.

"మీరు వరలక్ష్మిగారు కదూ! బ్యాంక్‌లో మీకు పెన్షన్ ఎకౌంట్ ఉంది."

"మీరు బ్యాంక్‌లో పని చేస్తున్నారు కదూ?" అందామె.

"అవును. లాస్యప్రియగారూ..."

"మా అమ్మాయే! లోపలికి రండి" బ్యాంక్‌లో పరిచితమైన ఉద్యోగులు కావడంతో లోపలికి ఆహ్వానించిందామె.

"వీరు మా మేనేజర్ రఘురామ్‌గారు. నా పేరు పినాకపాణి. లాస్యప్రియ మీ అమ్మాయి అని మాకు తెలియదు" కుర్చీలో కూర్చుంటూ అన్నాడు.

వారు తమ ఇంటికి ఎందుకు వచ్చారో ఆమెకు అర్థం కాలేదు. నిన్న ఉదయం బ్యాంక్‌లో డబ్బు డ్రా చేయడానికి వెళ్ళింది. తన వల్ల ఏమీ పొరపాటు జరుగలేదు. ఎందుకు వచ్చి ఉంటారు? ఆలోచిస్తోందామె.

మేనేజర్ రఘురామ్ అన్నాడు "అమ్మా! మేము వచ్చిన విషయం చెబుతాను. పినాకపాణి మా బ్యాంక్‌లో గత మూడు సంవత్సరాల నుండి ఆఫీసర్‌గా పని చేస్తున్నాడు. వయస్సు 26 సంవత్సరాలు. అతను ఎంత సాత్వికుడో అడపాదడపా బ్యాంకుకు వచ్చే మీకు అర్థమయ్యే వుంటుంది. నొప్పింపక, తానొవ్వక జీవితాన్ని గడిపే వ్యక్తి. ఎమ్మెస్సీ చదివాడు. తండ్రి చిన్నతనంలో పోయారు. ఒక తమ్ముడున్నాడు. ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. ఏడాది క్రితం తల్లి రైలు ప్రమాదంలో మరణించింది. ఆ బాధ నుంచి ఇపుడి పుడే కోలుకుంటున్నాడు. పెళ్ళి చేసుకోవాలన్న ఆలోచన కలిగి కొద్ది రోజుల క్రితం మ్యారేజ్ బ్యూరోకు వెళ్ళి పేరు రిజిస్టర్ చేయించుకున్నాడు. అక్కడ పని చేస్తున్న మీ అమ్మాయి కనిపించింది. ఆ తర్వాత మరో రెండు సందర్భాల్లో ఆమెను చూశాడు. లాస్యప్రియను పెళ్ళి చేసుకోవాలని ముచ్చటపడ్డాడు. నిన్న మీ అమ్మాయికి తెలియకుండా ఆమె వెనుక వచ్చి ఇల్లు తెలుసుకున్నాడు. పెళ్ళి సంబంధం గురించి మాట్లాడితే మీరు ఎలా స్పందిస్తారో అని అతను సంశయిస్తుంటే ఇపుడు నేనే వెంటబెట్టుకుని తీసుకు వచ్చాను. లాస్య




## కత్రీనా నిజంగా కత్తే!

తన అందచందాలతో కుర్రాళ్ళ గుండెల్లో గుబులు పుట్టిస్తున్న కత్రీనాకైఫ్ నిర్మాతల గుండెల్లో కూడా గుబులు పుట్టిస్తోందట. అయితే తన అందచందాల ప్రదర్శనతో కాకుండా సినిమాకు తను తీసుకునే రెమ్యూనరేషన్‌తోనట. ఒక్కొక్క సినిమాకు కోటిరూపాయలు డిమాండ్ చేస్తోందట కత్రీనా. నరసింహుడు సినిమాలో నటించడానికి గాను ఒకటిన్నర కోటి డిమాండ్ చేసినట్లు భోగట్టా. దాంతో ఆ నిర్మాత అమీషాపటేల్‌ని తీసుకున్నాట్ట. "నా రేటు ఇష్టమైన వాళ్ళే వస్తారు. లేకున్నా వచ్చే నష్టమేమీ లేదు" అంటూ తనదైన హిందీ యాసలో చెప్పింది కత్రీనా.

## కరెంటు

అర్జంటుగా
సూర్యుడికి
అరెస్టు వారెంటు
జారీ చేయండి
హద్దు మీరి మరీ
ప్రవర్తిస్తున్నాడు.
మనుష్యులనుకున్నాడా
ప్రాణులనుకున్నాడా
వడదెబ్బలు పెడదెబ్బలు కొడుతూ
ఏమీ తెలియనట్టు
తూర్పు నుంచి పడమరకి
పయనం కడతాడా
పన్నెండు గంటల
పగటి ప్రయాణంలో
ఎన్ని మారణ హోమాలు
ఎన్నెన్ని దహన కాండలు
సృష్టిస్తున్నాడో



రక్తం చేతికంటితేనే
హత్యానేరం మోపే ఈ రోజుల్లో
లోలోన కుళ్లపొడుస్తుంటే
చూస్తూ ఊరుకుంటారా...?
ఎన్ని పక్షులు,భిక్షకులు
పేవ్‌మెంటు మీద పిల్లలు
చెట్ల నీడ చింపిరి గుడ్డల తల్లులు
వృద్ధులు వ్యాధిగ్రస్తులు
ఈ మార్తాండ ప్రచండ ప్రతాపానికి
రాలిపోతున్నారో చూశారా
రెడ్‌హేన్డెడ్‌గా దొరుకుతున్నా
చూస్తూ ఊరుకుంటారేం చోద్యం
అందుకే సూర్యుడికి
అర్జెంటుగా అరెస్టు వారెంటు
జారీ చేయండి.

\- పేకేటి మోహనరావు

ప్రియకు పినాకపాణికి పెళ్ళి చేస్తే బాగుంటుందని నా కోరిక. మీ అభిప్రాయం చెప్పండి."

పినాకపాణి అన్నాడు "మీ అమ్మాయికి మరెవరితోనైనా పెళ్ళి నిశ్చయమైందో లేదో మాకు తెలియదు. ఆమెతో నేరుగా మాట్లాడడం సరైన పద్ధతి కాదనుకున్నాను. ఇలాంటి విషయాలు ఆడపిల్లలతో మాట్లాడడం కంటే ఇంటికి వచ్చి పెద్దవాళ్ళను కలవడం బెటర్ అనిపించింది. అందుకే నేరుగా మీ దగ్గరకు వచ్చాము."

"లాస్యకు ఇంకా సంబంధం నిశ్చయం కాలేదు. బి.కామ్ చదివి ఏడాది నుంచి ఉద్యోగం చేస్తోంది. పెళ్లి విషయంలో తుది నిర్ణయం తనదే" చెప్పింది వరలక్ష్మి.

తన ఫోటో టీపాయ్ మీద పెట్టాడు పినాకపాణి.

"లాస్యప్రియ గారికి ఈ ఫోటో చూపించండి. మళ్ళీ కలుస్తాం."

లేచి నిలబడ్డారు పినాకపాణి, రఘురామ్.

రెండు రోజుల తర్వాత ఆమె ఆఫీసుకు ఫోన్ చేశాడు పినాకపాణి.

"గుడ్ మార్నింగ్. రుక్మిణీ మ్యారేజ్ బ్యూరో" చెప్పింది లాస్యప్రియ.

ఆమె గొంతు వెంటనే గుర్తుపట్టాడు. "గుడ్ మార్నింగ్. నా పేరు పినాకపాణి. మొన్న మీ అమ్మగారిని కలిసి పెళ్ళి విషయం మాట్లాడాను. నా ప్రపోజల్‌పై మీ అభిప్రాయం చెబుతారా?"

కొద్ది క్షణాలు ఆలోచించిందామె.

"మీతో కొన్ని విషయాలు మాట్లాడాలి. ఆ తర్వాత ఈ విషయంలో మనం నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది."

"ఎక్కడ కలుసుకుందాం మీరే చెప్పండి. మీ ఆఫీస్ దగ్గర ఉన్న మినర్వా రెస్టారెంట్‌లో. కాని, పార్క్‌లోకాని సాయంత్రం కలుసుకుందామా?" అతని గొంతులో ఆత్రుత ధ్వనించింది.

"ఉహుఁ! వద్దు మీకు మా ఇల్లు తెలుసుగదా! వీలైతే ఆదివారం సాయంత్రం ఐదు గంటల లోపు ఇంటికి రాగలరా?"

"వస్తాను. థ్యాంక్యూ" ఫోన్ పెట్టేశాడు పినాకపాణి.

ఆదివారం సాయంత్రం పినాకపాణి వెళ్ళేటప్పటికి అల్మారాలో పుస్తకాలు సర్దుతూ కనిపించిందామె.

"రండి. కూర్చోండి" తల్లి మాటలకు వెనుదిరిగి చూసింది లాస్యప్రియ.

అతన్ని చూసి పలుకరింపుగా నవ్వింది. పుస్తకాలు ఒక పక్కకు సర్దివచ్చి కుర్చీలో కూర్చుంది.

"నా గురించి మీ అమ్మగారు పూర్తి వివరాలు చెప్పే ఉంటారు."

"అమ్మ చెప్పింది. ఆఫీస్‌లో కూడా మీ గురించి వివరాలు చూశాను"ఫ్రాంక్‌గా చెప్పింది.

తాను అడగదలచుకున్న విషయాలు అడగడానికి మొహమాటంగా అనిపించి కొద్ది నిముషాలు ఊరుకుంది. అతను కూడా నిశ్శబ్దంగా కూర్చున్నాడు.

ఇద్దరికీ టీ తెచ్చింది వరలక్ష్మి.

"మీరు మాట్లాడుతూ ఉండండి. నేను గుడికి వెళ్ళి వస్తాను."

"అమ్మా! త్వరగా వచ్చెయ్. నేను క్లాస్‌కు వెళ్ళాలి." చెప్పింది లాస్య.

"అలాగే!"

"తల్లి వెళ్ళడంతో కొంచెం ఇబ్బందిగా ఫీలైందామె. తన ఇబ్బందిని అతను గమనించకుండా సర్దుకుంది.

గోడ మీద వున్న ఫోటోపై అతని చూపు పడడం గమనించి అంది "మా నాన్నగారి ఫోటో. నాలుగేళ్ళ క్రితం చనిపోయారు."

అలాగా అన్నట్లు చూశాడు.

"నాతో ఏదో మాట్లాడాలన్నారు. చెప్పండి." కొద్ది నిమిషాల తర్వాత అడిగాడు. ప్రశాంతంగా ఉంది పినాకపాణి ముఖం.

"నా భర్తకు ఎలాంటి దురలవాట్లు ఉండకూడదు అని కోరుకునే ఒక మామూలు మధ్య తరగతి యువతిని నేను."

నవ్వొచ్చింది అతనికి.

"ధూమపానం, మద్యపానం, జూదం వంటి దురలవాట్లేమీ నాకు లేవు. దురలవాట్లకు లోనై సమయాన్ని, ఆరోగ్యాన్ని, డబ్బును వృథా చేసుకునే మనిషిని కాదు. మంచి అలవాట్లతో మా అమ్మ నన్ను, మా తమ్ముణ్ణి పెంచింది."

"పెళ్ళయ్యాక ఉద్యోగం చేయాలా, వద్దా అనేది పూర్తిగా నా ఇష్టం మీద ఆధారపడి వుంటుంది."

"ఉద్యోగం చేయమని కానీ, వద్దని కానీ నేను శాసించను."

"నేను ఎప్పుడైనా మా అమ్మను, అక్కను చూడడానికి వెళతానన్నపుడు ఇపుడు వద్దు, తర్వాత వెళ్ళవచ్చు అని ఆంక్షలు విధించకూడదు."

"అలా ఎప్పుడూ అనను. తల్లిదండ్రుల విలువ, తోడబుట్టినవారి విలువ నాకు బాగా తెలుసు."

"ఈ పెళ్ళి జరిగితే మీకు కట్నం ఏమీ రాదు. బాగా ఆలోచించుకోండి."

"ఆలోచించే చెబుతున్నాను. నేను కట్నం ఆశించడం లేదు."

"ప్రతి రోజూ తెల్లవారు ఝామున నాలుగున్నర గంటలకు..."

భయం వేసిందతనికి. ఆమె మాటలకు అడ్డు పడ్డాడు.

"తెల్లవారుఝామున నాలుగున్నరకు నిద్ర లేవడమంటే కొంచెం కష్టమే. ఆరు గంటలకు లేవడం నాకు అలవాటు. ఈ ఒక్క కండిషన్‌కు మినహాయింపు ఇవ్వండి."

"నన్ను వాక్యం పూర్తి చేయనివ్వండి. తెల్లవారు ఝామున నాలుగున్నర నుండి ఒక గంటన్నర సేపు నేను సంగీతం ప్రాక్టీస్ చేసుకుంటాను. ప్రతిరోజూ ఈ గోల ఏమిటి? అని తర్వాత విసుక్కోకూడదు."

"టేప్ రికార్డర్, టీవీ మొదలైవి ఏమీ ఆన్ చేయకుండానే మంచి సంగీతం స్వయంగా వినిపించి సుప్రభాతం పాడి నన్ను నిద్ర లేపుతుంటే నాకు సంతోషమే."

"ఆరు గంటల వరకు నిద్ర లేవను అని ఇపుడే అన్నారు కదా! నా వల్ల నిద్రాభంగమవుతుందేమో ఆలోచించుకోండి."

"ఊహూఁ! డిస్టర్బెన్స్ ఉండదు."

"ప్రతి ఆదివారం పూట ఉదయం కనీసం 3,4

## పుస్తకాలు

### స్వర్ణభారతి

రచయిత్రి :
డా॥ అనంతలక్ష్మి
వెల : రూ. 25/-
పుటలు : 69

ప్రాప్తిస్థానము : గాయత్రి పబ్లికేషన్స్, 1.9.327/1, రాంనగర్ గుండు, హైదరాబాద్ 500 044. విశాలాంధ్ర విక్రయశాలలు, నవోదయ పబ్లికేషన్, సుల్తాన్ బజార్, హైదరాబాద్, నవయుగ సెంటర్, కోఠి, హైదరాబాద్, బుక్ లింక్స్, నారాయణగూడ, హైదరాబాద్.

స్వర్ణభారతి ప్రబోధ గీతాల నవ్యభారతి, బాలల పాలిట గేయ సరస్వతి, అనంతలక్ష్మి హస్తాల నుండి జారిన అక్షయ సంపుటి. రచయిత్రి ప్రతిమకు సరస్వతీ అభ్యర్థన నిదర్శనం. భరతమాత చిత్రం చూపరులకు మోదము కలిగించే కవరు పేజీతో విరాజిల్లుచున్నది. చిన్నచిన్న పదములతో, పెద్దపెద్ద భావ గాంభీర్యమును విశదీకరించు స్వర్ణభారతి, విద్యార్థి లోకానికి దేశభక్తిని ప్రకటింపజేయుటకు దోహదపడే ఓ సద్వర్తి. ఒక్కొక్క శీర్షిక ఒక్కొక్క రాగసరళిలో సాగింది. స్వర్ణభారతి పెద్దలకును, పిల్లలకునూ ఆనందాంబుధిలో వోలలాడింపజేసే నవ్య గీతిమాలిక. స్వర్ణఫలం శీర్షిక నుండి జయభారతి శీర్షిక వరకు రచయిత్రి సాగించిన పద రామణీయకం అద్భుతం, అమోఘం, అనిర్వచనీయం. ప్రతి శీర్షిక హిమాలయోత్తుంగ శిఖరమే. తెలుగు భాషపై మమకారం రచయిత్రి శైలిలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. స్వర్ణభారతి ప్రతివారూ పఠించి ఆనందయుక్తులగుదురు గాక. స్వర్ణభారతి గేయాలతో భరతమాతకు నిద్దాం దేశభక్తియుత హారతి.

- విద్వాన్ కో. శ్రీ.

గంటల పాటు నాకు ఇష్టమైన రీతిలో కాలం గడుపుతాను. ఈ విషయంలో నన్ను అడ్డుకోవడానికి ప్రయత్నించకూడదు."

"అడ్డుకోను. నా భార్య వ్యక్తిత్వాన్ని గౌరవించడం నా ధర్మం." అన్నాడు.

అతని ముఖంలోకి సూటిగా చూసింది. స్నేహపూర్వకంగా, నిర్మలంగా ఉన్నాయి అతని చూపులు.

"మీరు కోరి వచ్చారని నేను చులకన చేసి ఇలా మాట్లాడుతున్నానని అనుకుంటారేమో! దయచేసి అలా అనుకోకండి. పెళ్ళయ్యాక మనస్పర్థలు రావడం కంటే అన్ని విషయాలు ముందే మాట్లాడుకుంటే మేలు అనిపించింది. నా కండిషన్లు చెప్పాను కదా! మీరు కూడా ఏమైనా అడగదలచుకుంటే అడగండి."

"అడగడానికి ఏమీ లేవు."

"ఇప్పుడు కూడా మీరు ఈ పెళ్ళికి ఇష్టపడుతున్నారా? నిజం చెప్పండి?"

"నిజంగా ఇష్టపడుతున్నాను. నాకు మీరే కావాలి." ఎలాంటి తడబాటు లేకుండా చెప్పాడు.

మౌనంగా ఊరుకుంది లాస్యప్రియ. ఆమె జవాబు కోసం ఎదురు చూస్తూ నిశ్శబ్దంగా కూర్చున్నాడు పినాకపాణి.

వరలక్ష్మి గుడి నుంచి వచ్చింది.

వాల్‌క్లాక్ చూసి లేచి నిలబడింది లాస్య.

"అమ్మా! నాకు క్లాస్‌కు టైమైంది. మాస్టారు నాకోసం ఎదురు చూస్తుంటారు" తల్లితో చెప్పి అల్మారాలో నుండి పుస్తకం తీసుకుంది.

"సంగీతం క్లాస్‌కు వెళ్తున్నాను. నాతో పాటు రాగలరా?" నెమ్మదిగా అడిగింది.

"పదండి" కుర్చీలో నుంచి లేచాడు పినాకపాణి.

బయటికి వచ్చాక స్కూటర్ వైపు నడవబోయాడు.

"మాస్టారి ఇల్లు దగ్గరే. నడిచి వెళ్దాం" అంది.

లాస్య మనసు చూచాయగా అర్థమైంది వరలక్ష్మికి. సంతోషంగా అనిపించిందామెకు. కనిపించినంత దూరం వారివైపు చూస్తుండిపోయింది.

రోడ్డు మీద పక్క పక్కనే నడుస్తున్నా వారి మధ్య సంభాషణ జరగలేదు. నిశ్శబ్దంగా నడిచారు.

మాస్టారి ఇంటికి చేరుకుని గేటు తీసుకుని లోపలికి నడిచిందామె. గేటు కొంచెం తెరచి పట్టుకుని అతనివైపు చూసింది రమ్మన్నట్లుగా. ఆమె వెనుక లోపలికి వచ్చి గేటు వేశాడు.

వరండాలో వాలు కుర్చీలో కూర్చుని టేప్ రికార్డర్‌లో ఈమని శంకర్‌శాస్త్రిగారి వీణావాదన వింటున్నారు మాస్టారు.

ఆయన పాదాలకు భక్తితో నమస్కరించి మాస్టారికి కుడివైపున కింద కూర్చుంది లాస్యప్రియ.

"అమ్మా! లాస్యా!" పిలిచారు మాస్టారు.

"అవును. మాస్టారు నేనే."

"నీతో పాటు మరొకరు వచ్చారు. ఎవరమ్మా?" అడిగారు అంధుడైన మాస్టారు.

అప్రతిభుడై ఆయననే చూస్తున్నాడు పినాకపాణి. 70 యేళ్ళ వయసుంటుందాయనకు. తాను నోరు తెరచి ఏమీ మాట్లాడలేదు. ఆమెతో పాటు మరొకరు వచ్చారని ఆయన ఎలా గ్రహించారు? మాస్టారి గ్రహణశక్తికి అబ్బురపడుతున్నాడు పినాకపాణి.

తలెత్తి అతనివైపు చూసింది లాస్యప్రియ. పినాకపాణి కూడా ఆమె వైపు చూశాడు.

"నాకు కాబోయే భర్త మాస్టారూ!"

పినాకపాణి పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్నాయి. ఆమె తనను మాస్టారుకు పరిచయం చేసిన తీరుకు.

ఈ పెళ్ళికి ఆమె ఇష్టపడుతోందని అతనికి అర్థమైంది.

ముందుకు వచ్చి ఆయన పాదాలు తాకి నమస్కరించి మాస్టారికి ఎడమ చేతివైపున కింద కూర్చున్నాడు.

సంతోషంతో పడక కుర్చీలో కొంచెం ముందుకు వంగి అతని చేతుల స్పృశించారాయన ఆత్మీయంగా.

"నా పేరు పినాకపాణి" పరిచయం చేసుకున్నాడు.

"చక్కటి పేరు. లాస్య నాకు కన్న బిడ్డల కంటె ఎక్కువ. ఈ బంగారు తల్లికి మంచి భర్త లభించాలని ప్రతి రోజూ భగవంతుణ్ని కోరుకుంటున్నాను. తనను జాగ్రత్తగా చూసుకో నాయనా!"

"మీ బంగారు తల్లిని అపురూపంగా చూసుకుంటాను మాస్టారూ!" ఆమె వైపు చూస్తూ మాస్టారితో చెప్పాడు.

"చాలా సంతోషం బాబూ!"

పసుపు రాసుకున్న పాదాలు దగ్గరగా కనిపించి తలెత్తి చూశాడు పినాకపాణి.

"దాక్షాయణీ! మన లాస్యకు కాబోయే భర్త ఇతను" సంతోషంగా చెప్పారు మాస్టారు.

ఆమె గురుపత్ని అని అర్థమైందతనికి. చేతులు జోడించి నమస్కరించాడు అప్రయత్నంగా.

"మా లాస్యను బాగా చూసుకోవాలి" లాస్య తల మీద ఇష్టంగా చేయి వేస్తూ అందామె.

"అలాగే" అన్నాడు పినాకపాణి నవ్వుతూ.

"అమ్మా! ఇద్దరూ ఎక్కడికైనా వెళతారా? వెళ్ళి రండి!" మాస్టారు లాస్యతో అన్నారు.

"ఎక్కడికీ వెళ్ళం మాస్టారూ! తనను మీకు చూపించాలనిపించింది. అందుకే ఇక్కడికి తోడు రమ్మని అడిగాను" గురువుగారితో చెప్పి పినాకపాణి వైపు చూసింది.

"నాతో పాటు ఇక్కడికి వచ్చినందుకు థ్యాంక్స్." అంది.

వృద్ధ దంపతుల వద్ద సెలవు తీసుకుని సంతోషంగా గేటు వైపు నడిచాడు పినాకపాణి.

పాఠం మొదలైంది. మాస్టారితో ఆమె స్వరం కలిపి పాడుతోంది.

నాలుగు వారాల తర్వాత...

అర్ధరాత్రి ముహూర్తం.

పెళ్ళి కనుల పండుగ్గా జరిగింది.

వివాహవేడుకలో భాగంగా తెల్లవారుఝామున నక్షత్ర దర్శనం చేసుకున్న తర్వాత ఆమెతో నెమ్మదిగా ఏదో చెప్పాడతను.

ముచ్చటగా కనిపిస్తున్న నవదంపతుల వైపు చూశాడు పురోహితుడు.

మెడలో కొత్తగా చేరిన మంగళ సూత్రాలను, బరువుగా ఉన్న పూలజడను సరిచేసుకుంటున్న లాస్య తల కొద్దిగా పక్కకు తిప్పి పినాకపాణి వైపు చూసింది.

"ఈ మాట షష్టిపూర్తి రోజు కూడా చెప్పాలి" ముగ్ధమనోహరంగా నవ్వింది.

పినాకపాణి ఏమన్నాడో వినిపించలేదు కానీ, ఆమె మాటలు వినిపించి పురోహితుడు నవ్వాడు.

అతని నవ్వు చూసి కొద్దిగా సిగ్గుపడ్డారు నవవధూవరులు.